

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



**విలేకరులు కావలెను.**

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256




ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 34 | ఆదివారం 10, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


## ఏపీఐఐసీ

# మౌనవ్రతం



**- ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్లు చేసిచ్చిన జోనల్ మేనేజర్లు**
**- పరిశ్రమల శాఖా మంత్రికి ఫిర్యాదు**
**- ఏపీఐఐసీ చీఫ్ జనరల్ మేనేజరు విచారణ**
**- రోజులు గడుస్తున్నా రిపోర్టులు సున్నా**
**- ఈ మౌనం అక్రమార్కులకు అర్ధాంగీకారమా?**

ఏపీ బ్యూరో (ప్రజాసీమ): కడప జిల్లా రాజంపేట శివార్లలో బోయినపల్లె వద్దనున్న ప్రభుత్వ భూముల కబ్జా వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక భూవివాదంగా మిగలలేదు. ఇది ప్రభుత్వ యంత్రాంగం స్పందనను, చట్టాల అమలును, అధికార వ్యవస్థల నిబద్ధతను ప్రశ్నించే స్థాయికి చేరుకుంది. ఈ విషయమై సమగ్ర ఆధారాలతో తనకు అందిన ఫిర్యాదును పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ దాని తీవ్రతను గుర్తించి ఏపీఐఐసీ చీఫ్ జనరల్ మేనేజరు(సీజీఎం)కు అప్పగించారు. మొదట్లో విచారణ చేస్తున్నామన్న అధికారులు ఇప్పటికీ అదే మాట చెబుతున్నారు. కొసమెరుపు ఏంటంటే రెండు దశాబ్దాలుగా సాగిన ఈ ప్రభుత్వ భూముల కబ్జాలు అన్నింటికీ ఒకేసారి చట్టబద్ధత కల్పించాలని చూసిన కడప జోనల్ మేనేజరునే నివేదిక కోరామని సీజేఎం చెప్పడం.

**అక్రమ నిర్మాణాల వెనుక అస్పష్టమైన హక్కులు**

ఈ వివాదానికి సంబంధించిన భూములు కడప జిల్లాలోని మన్నూరు, తాళ్లపాక గ్రామాల్లో ఉన్నాయి. సర్వే నంబర్లు 47, 52, 53, 54, 1076/4, 1076/10లలో ఉన్న మొత్తం 34.46 ఎకరాల భూమి ప్రస్తుతం విద్యాసంస్థలు, హాస్టళ్లు, కళ్యాణ మండపాలు, కమర్షియల్ నిర్మాణాలతో నిండిపోయింది. ఈ నిర్మాణాలన్నింటికీ ఆధారమైన భూమి హక్కులే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి. ఎందుకంటే ఆర్టీఐ ద్వారా వచ్చిన అధికారిక సమాధానంలో ఏపీఐఐసీ స్వయంగా ఆ ప్రాంతంలో ఎలాంటి ఇండస్ట్రియల్ పార్క్ లేదా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు కాలేదని అంగీకరించింది. అంటే గెజిట్ నోటిఫికేషన్, ప్రభుత్వ ఉత్తర్వులు, భూసేకరణ లేదా బోర్డు రెజల్యూషన్ వంటి చట్టబద్ధమైన ప్రాథమిక ఆధారాలేవీ లేవని స్పష్టమవుతోంది.

**చట్టబద్ధత ఇవ్వని కలెక్టర్**

ఈ కేసులో మరింత కీలకమైన అంశం 22–ఎ జాబితా నుంచి భూములను తొలగించేందుకు చేసిన ప్రయత్నం. ఏపీఐఐసీ జోనల్ కార్యాలయం ఈ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ప్రతిపాదన పంపగా, జిల్లా కలెక్టర్ దానిని నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. సరైన కేటాయింపు ఆర్డర్ లేదనే కారణాన్ని కలెక్టర్ స్పష్టంగా పేర్కొనడం ద్వారా ఆ భూములపై ఏపీఐఐసీకి హక్కు లేదని ప్రభుత్వమే అంగీకరించినట్లయింది. అయితే చట్టబద్ధమైన హక్కు లేకపోతే 22–ఎ జాబితాలో ఉన్న భూములపై 2000 నుండి 2019 వరకు పలు డాక్యుమెంట్లు ఎలా నమోదయ్యాయన్నది అతిపెద్ద ప్రశ్న. అధికార వ్యవస్థ సహకారం లేకుండా ఇలాంటి చట్టవిరుద్ధమైన రిజిస్ట్రేషన్లు సాధ్యం కావని న్యాయ నిపుణులు గట్టిగా చెబుతున్నారు.

**నిశ్శబ్దంలో నిగూఢమైన నిజాలు**

2లో


## సీవీకే అధినేత తిరుమావళవన్‌ను
# స్వయంగా కలవనున్న విజయ్



చెన్నై(ప్రజా సీమ) : తమిళనాడు రాజకీయాల్లో సస్పెన్స్ పీక్స్‌కు చేరింది. ద్రవిడ గడ్డపై ఎన్నికల పరంగా బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్నప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ దగ్గర విజయ్ (టీవీకే) వెనుకబడటం ఇప్పుడు హాట్ టాపిక్. ఒకవైపు విజయోత్సాహం, మరోవైపు అధికార పీఠానికి అడుగు దూరంలో ఆగిపోయిన పరిస్థితి విజయ్ రాజకీయ భవిష్యత్తుకు అగ్నిపరీక్షగా మారింది. తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 సీట్లు ఉండగా, ప్రభుత్వాన్ని


2లో

# ప్రకాశం జిల్లాలో భూ ప్రకంపనలు
## ఉలిక్కిపడ్డ ప్రజలు



ఒంగోలుబ్యూరో, (ప్రజా సీమ) : ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో శుక్రవారం రాత్రి స్వల్ప భూ ప్రకంపనలు నమోదయ్యాయి. అకస్మాత్తుగా భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ ప్రకంపనల ప్రభావం కనిపించినట్లు స్థానికులు వెల్లడించారు. ముఖ్యంగా దేవుడు చెరువు, నెల్లూరు బస్టాండ్, మామిడిపాలెం ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించినట్లు ప్రజలు తెలిపారు. రాత్రి సమయంలో ఇళ్లలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో జనాలు ఉలిక్కిపడ్డారు. కొన్ని ఇళ్లలో

2లో



# మంత్రి సంజీవ్ అరోరాను అరెస్టు చేసిన ఈడీ

చండీఘడ్, (ప్రజా సీమ) : పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరాను ఈడీ అరెస్టు చేసింది. మనీల్యాండరింగ్ కేసులో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఫెమా ఉ ల్లంఘనలకు పాల్పడినట్లు ఈడీ పేర్కొన్నది. ఇవాళ చండీఘడ్‌లోని నివాసంలో ఆయన అరెస్టు చేశారు. పంజాబ్ పరిశ్రమల, విద్యుత్తు శాఖ మంత్రి సంజీవ్ ఆరోరా(ఞఖఅయవవజ౹ాతీశీఞ) నివాసంపై ఇవాళ ఈడీ తనిఖీలు చేపట్టింది. ఆ తర్వాత సంజీవ్ అరోరాను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. చండీఘడ్‌లోని సెక్టార్ 2లో ఉన్న నివాసంలో ఆయన్ను అరెస్టు చేశారు. ఢిల్లీ, గురుగ్రామ్, చండీఘ్‌తో పాటు హంప్టన్ స్కై రియాల్టీ లిమిటెండ్ సంస్థ కార్యాలయంలోనూ తనిఖీలు నిర్వహించారు. ఫేక్ జీఎస్టీ కొనుగోళ్లు చేసినట్లు సంజీవ్ అరోరా కంపెనీపై ఫిర్యాదులు ఉన్నాయి. సుమారు వంద కోట్ల ఖరీదైన మొబైల్ ఫోన్లు ఖరీదు చేసినట్లు ఉన్నది. దుబాయ్ నుంచి భారత్‌కు అక్రమ రీతిలో ఫండ్స్ తరలించారు. ఫేక్ జీఎస్టీ బిల్లులు సృష్టించారు. మంత్రి సంజీవ్ అరోరా ఇంటిపై దాడులు చేయడం ఈ ఏడాది ఇది మూడోసారి. మనీల్యాండరింగ్ కేసులో దర్యాప్తు జరుగుతున్నది. ఉదయం 5 గంటలకు చండీఘడ్‌లోని మంత్రి

2లో

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక



# ఏపీపీగా నియమితులైన జె.గణపతికి అభినందనల వెల్లువ

## - ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు





మదనపల్లె (ప్రజా సీమ) : ప్రముఖ న్యాయవాది జె.గణపతి మదనపల్లెలోని ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా నియమితులు కావడంతో ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్,ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్,పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్ బాబు,మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు,ఎన్.పి.భాస్కర్ నాయుడు,ఎన్.పి.ప్రకాష్,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జె.గణపతి న్యాయవాద వృత్తికే వన్నెతెచ్చారని ఏపీపీగా మరింత సమర్థవంతంగా పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీకి ఆయన న్యాయపరమైన సూచనలు,సలహాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు.న్యాయవాదిగా ఆయన జిల్లాలో అందరికీ సుపరిచితులన్నారు.అటువంటి వ్యక్తిని ఏపీపీగా నియమించడం ఎంతో శుభసూచకమని కొనియాడారు.ప్రజల న్యాయపరమైన సమస్యలను ఆయన ఎంతో చాకచక్యంగా పరిష్కరించగలరన్నారు.భవిష్యత్తులో న్యాయవ్యవస్థలో ఆయన మరింత ఉన్నత స్థితికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.అనంతరం ఏపీపీ గణపతి మాట్లాడుతూ తాను ఏపీపీగా ఎంపికైన శుభ సందర్భంలో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,న్యాయవాదులు,మిత్రులు శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఏపీపీగా కేసులకు సత్వర పరిష్కారం చూపి న్యాయ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగే విధంగా విధులు నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# జంగాల శివరాంపై బీఎస్పీ నాయకుల ఆరోపణలు అవాస్తవం

## - తిప్పికొట్టిన జనసైనికులు,వీరమహిళలు



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాంపై బీఎస్పీ నాయకులు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని జనసేన నాయకులు ఖండించారు.శనివారం కమ్మవీధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రటరీ సనావుల్లా మాట్లాడుతూ గత రెండు రోజులుగా బిఎస్పి పార్టీ నాయకుల మీడియా సమావేశంలో మదనపల్లి టమాటో మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరాంపైన నిరాధర ఆరోపణలు అసత్యమన్నారు.జంగాల శివరాం టమోటా మార్కెట్ యార్డులో బెదిరింపు చర్యలకు పాల్పడ్డారని,అంతే కాకుండా డబ్బులు వసూలు చేశారని,ఏఎంసి చైర్మన్ పదవిని డబ్బులు ఇచ్చి కొనుగోలు చేశారన్న బీఎస్పీ నాయకుల వ్యాఖ్యలపై అర్థరహితమన్నారు.బిఎస్పి నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని సూచించారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీపతి మాట్లాడుతూ టమాటో మార్కెట్లో కాంట్రాక్టు టెండర్ ద్వారా పిలుస్తారని ఇది సంవత్సరానికి ఒకసారి టెండర్ అనేది ఎవరైనా పాల్గొనవచ్చని తద్వారా టెండర్ ఎవరికి దక్కితే వారికే సొంతమని చెప్పారు.అలాగే టౌన్ సెక్రటరీ నాగమణి మాట్లాడుతూ ఏఎంసి చైర్మన్ డబ్బులు ఇచ్చి చైర్మన్ పదవి సొంతం చేసుకున్నారని ఆయన ఎవరికి డబ్బులు ఇచ్చారని మీరు నిరూపించాలని సవాల్ విసిరారు శ్రీ.వీర మహిళ టౌన్ సెక్రటరీ పద్మావతి మాట్లాడుతూ వైసిపి హయాంలో చాలా అవినీతి,భూ కబ్జాలు,దౌర్జన్యాలు బెదిరింపు చర్యలు జరిగాయని వాటి గురించి బీఎస్పీ నాయకులు ఏనాడు ప్రస్తావించలేదని,సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధం కేసులో మీరు అంతా ఎక్కడున్నారని నిలదీశారు.ఇది కేవలం జంగల శివరాం రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని,ఇవి మరోసారి పునరావృతమైతే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ సనావుల్లా,ఏఎంసి డైరెక్టర్ లక్ష్మీపతి,టౌన్ సెక్రెటరీ నాగవేణి,టౌన్ సెక్రెటరీ పద్మావతి,టౌన్ ఉపాధ్యక్షులు పురం నగేష్,టౌన్ ఉపాధ్యక్షులు కొలిమి ప్రసాద్,టౌన్ సెక్రెటరీ జనార్ధన్,శీనా,రమణ ఆనంద్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా పోటీలలో సత్తాచాటిన మిట్స్ విద్యార్థులు

## - అభినందించిన ఛాన్సులర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి





కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కడపలోని కేఎస్ఆర్ఎమ్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన కేఎస్ఆర్ఎమ్ అంతర్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా పోటీలు – 2026లలో విశేష ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కళాశాలల నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో మిట్స్ యూనివర్సిటీ మహిళా జట్లు వాలీబాల్ మరియు టెన్నికాయిట్ విభాగాలలో ద్వితీయ స్థానాలను సాధించారని తెలిపారు.వాలీబాల్ విభాగంలో రూ.5,000 నగదు బహుమతి,టెన్నికాయిట్ విభాగంలో రూ.1,500 నగదు బహుమతిని గెలుచుకున్నారు.ఈ విజయంతో విద్యార్థినుల కృషి,క్రమశిక్షణ,జట్టు భావన మరియు క్రీడాస్ఫూర్తి ప్రతిఫలించిందని ప్రశంసించారు.ఈ పోటీలలో ఈసీఈ,డేటా సైన్స్,ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ విభాగాలకు చెందిన విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు.క్రీడా రంగంలో విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ సహకారంఅందిస్తున్న మిట్స్ యూనివర్సిటీ యాజమాన్యానికి ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ సి.దామోదరన్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ సి.దామోదరన్ విభాగాధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసీ మౌనవ్రతం

ఈ వ్యవహారంపై అందిన ఫిర్యాదులో ఫోర్జరీ, మోసం, నకిలీ పత్రాల వినియోగం మరియు క్రిమినల్ కుట్ర వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ప్రైవేట్ వినియోగంలో ఉండటం వల్ల ఖజానాకు భారీ నష్టం జరిగిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఇంతటి తీవ్రమైన అంశాలపై మంత్రి స్థాయి నుండి ఆదేశాలు వచ్చినా అధికారులు ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారనేది చర్చనీయాంశంగా మారింది. ఫైళ్లు పరిశీలించారా లేదా సంబంధిత అధికారులను ప్రశ్నించారా అనే విషయాలపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదు. ఇన్ని ఆధారాలు బయటపడినా చర్యలు కనిపించకపోవడం చూస్తుంటే, ఈ మౌనం నిజంగానే అక్రమాలకు అర్ధాంగీకారమా అన్న సందేహం ప్రజల్లో బలపడుతోంది.

# మంత్రి సంజీవ్ అరోరాను అరెస్టు చేసిన ఈడీ

ఇంటికి ఈడీ చేరుకున్నది. ఆపరేషన్ సమయంలో మంత్రి నివాసం ముందు ఈడీ అధికారులకు చెందిన 8 వాహనాలను నిలిపారు. ఏప్రిల్‌లో ఓ సారి ఈడీ రెయిడ్ నిర్వహించింది. ఫెమా చట్టం ఉల్లంఘన కింద ఓ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తు ఏజెన్సీలకు సహకరించనున్నట్లు ఆయన గతంలో చెప్పారు. పరిశ్రమలకు కేటాయించిన భూములను రెసిడెన్షియల్ ప్రాజెక్టుల కోసం వాడుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసుతో లింకున్న మనీల్యాండింగ్ అంశంపై సంజీవ్ అరోరాను ప్రశ్నించారు. అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్ సింగ్ లాంటి ఆప్ నేతలు అరోరాకు అండగా ఉన్నా.. ఈడీ మాత్రం తన పని తాను చేసుకుపోయింది.

## సీవీకే అధినేత తిరుమావళవన్‌ను స్వయంగా కలవనున్న విజయ్

ఏర్పాటు చేయడానికి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం విజయ్ పక్షాన 116 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. అంటే, మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతు ఉంటేనే ఆయన ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించగలరు. ప్రస్తుత పరిస్థితుల్లో కింగ్ మేకర్‌గా విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) నిలిచింది. ఈ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిద్దరూ మద్దతు ఇస్తే విజయ్ బలం 118కి చేరుతుంది. అయితే, వీసీకే అధినేత తిరుమావళవన్ ఇంకా డీఎంకే నాయకత్వంతో చర్చలు జరుపుతుండటం ఉత్కంఠను పెంచుతోంది. ఈ రోజు విజయ్ స్వయంగా తిరుమావళవన్‌ను కలిసి మద్దతు కోరనున్నారు. ఒకవేళ ఆయన గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఇక చెన్నైలో టీవీకే శ్రేణులకు పండుగే. నిన్నటి వరకు అంతా సాఫీగా సాగుతుందనుకున్న తరుణంలో, టీటీవీ దినకరన్ నేతృత్వంలోని ఏఎంఎంకే, ఐయూఎంఎల్ పార్టీలు విజయ్‌కు మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేయడం విజయ్ కు పెద్ద షాక్ ఇచ్చింది. విజయ్ బుధ, గురువారాల్లో మూడుసార్లు గవర్నర్ అర్లేకర్‌ను కలిసినప్పటికీ, ఆయన నుంచి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం అందలేదు. 118 మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన మద్దతు లేఖలను సమర్పించాల్సిందేనని గవర్నర్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. బలం నిరూపించుకోకుండా ప్రమాణ స్వీకారానికి అనుమతించబోమని రాజ్‌భవన్ వర్గాలు స్పష్టం చేశాయి.

# ప్రకాశం జిల్లాలో భూ ప్రకంపనలు

ఫ్యాన్లు, కిటికీలు స్వల్పంగా కంపించడంతో భయపడిన ప్రజలు వెంటనే ఇళ్ల బయటకు పరుగులు తీశారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు ఇప్పటివరకు సమాచారం లేదు. భూ ప్రకంపనల విషయాన్ని స్థానికులు వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రకంపనల తీవ్రత ఎంత మేర నమోదైందన్న అంశంపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఒంగోలు నగర ప్రజల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. కాగా, గతంలో కూడా ప్రకాశం జిల్లాలో పలు మార్లు స్వల్ప భూ ప్రకంపనలు సంభవించిన విషయం తెలిసిందే.

# తెలుగుదేశం సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్ కి మాతృవియోగం

## - నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ రెడ్డి,టిడిపి నేతలు





మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రాజంపేట పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాతృమూర్తి రాటకొండ సీతమ్మ మృతిపట్ల పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శనివారం నిమ్మనపల్లి మండలం,ఆచార్లపల్లిలోని వారి స్వగృహానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,టీడీపీ రాష్ట్ర నాయకులు రాటకొండ మధుబాబులతో కలిసి చేరుకున్న ఎమ్మెల్యే సీతమ్మ మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే,ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతమ్మ మృతి ఎంతో బాధాకరమని,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు.ఆర్.జె. వెంకటేష్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు.అదేవిధంగా ఏపిపి జె.గణపతి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి,సీడ్ మల్లికార్జున నాయుడు,యాళగిరి దొరస్వామి నాయుడు,సింహం శ్రీకాంత్, మహబూబ్ ఖాన్,నరసింహారెడ్డి,శివకృష్ణ,టిడిపి కలికిరి మండల అధ్యక్షులు షాబుద్దీన్,గుర్రంకొండ మండల అధ్యక్షులు జగదీష్,ఎల్లుట్ల మాజీ సర్పంచ్ మురళి చలమారెడ్డి,కలికిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వర్మ,సిబ్బాల దినకర,వాటర్షెడ్ రవి,స్థానిక టీడీపీ నాయకులు,కూటమి కార్యకర్తలు పాల్గొని సీతమ్మ పార్థీవ దేహానికి ఘన నివాళులర్పించారు.

# రోజురోజుకి శృతిమించిపోతున్న అధికార పార్టీ ఆగడాలు

**- మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆగ్రహం**

**- రవితేజ కుటుంబానికి అండగా ఉంటామని హామీ**





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలకు,అధికార యంత్రాంగం తోడు కావడంతో వైఎస్సార్సీపీ వారు చిన్న పొరపాటు చేసినా భూతద్దంలో చూస్తూ వేధింపులకు గురి చేయడం రివాజుగా మారిందని,మదనపల్లె చుట్టూ జరుగుతున్న భూకబ్జాలు,ఫేక్ పట్టాలపై చర్యలు ఎక్కడని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు.మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లెకు చెందిన దళిత వికలాంగుడు,వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ రవితేజ ఇంటిపైకి జేసీబీతో వెళ్ళి నిర్మాణాన్ని కూల్చివేసి బాత్రూమ్‌ను పూడ్చివేయడాన్ని తెలుసుకున్న నిస్సార్ అహమ్మద్ బాధితుడు రవితేజ కుటుంబాన్ని శనివారం పరామర్శించి,అండగా వుంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.ప్రభుత్వ యంత్రాంగాన్ని రాజకీయ కక్షసాధింపుకు ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు.వైసీపీ సోషల్ మీడియాలో చురుకుగా వున్న దళిత వికలాంగుడిపై దౌర్జన్యానికి పాల్పడటం,మహిళల పట్ల దౌర్జన్యం చేసి,కూటమి ప్రభుత్వ అసలు స్వరూపం ఈ ఘటనతో బయటపడిందన్నారు.తమ పార్టీ వారిపై నిరంతరం వేధింపులు,అక్రమ కేసులు,దాడులు జరగడం రాష్ట్రంలో నిత్యకృత్యంగా మారిందని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత తమకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని లక్ష్యంగా చేసుకుని అణచివేత చర్యలకు దిగడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.మదనపల్లె చుట్టూ ఎటుచూసినా భూకబ్జాలు,ఫేక్ పట్టాలు రాజ్యమేలుతోందన్నారు.వీటిపై చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రంగం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తోందని,జగన్ 2.0 లో కార్యకర్తలకు అండగా నిలవడానికి డిజిటల్ బుక్ తీసుకుని రావడం జరిగిందన్నారు.వైకాపా వారిని సెకండ్ క్లాస్ పౌరులుగా చూస్తున్నారనే ఆవేదన వ్యక్తం చేశారు.దళితులు,బలహీన వర్గాల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం వారిపైనే దాడులు చేయడం సిగ్గుచేటని విమర్శించారు.రవితేజ కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని,ఈ ఘటనపై న్యాయపరంగా,ప్రజా ఉద్యమాల ద్వారా పోరాడతామని స్పష్టం చేశారు.ఇలాంటి దుశ్చర్యకు పాల్పడే వారు భవిష్యత్తులో సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,దావూద్,రఫీ,ముబారక్,అయూబ్,ఖాదర్ భాషా,ఎహసాన్,వీరయ్య,కొత్తపల్లి నాగార్జున నాయుడు, సాధిక్,విష్ణువర్ధన్ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,అబ్దుల్లా,మాలేపాటి చలపతి,జబి,నజీర్,రియాజ్,నాగరాజ,జాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో మూడు రోజులపాటు ఆన్‌లైన్ ఏఐ శిక్షణ కార్యక్రమం

**- కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి వెల్లడి**

**- గోడపత్రికలను ఆవిష్కరించిన యాజమాన్యం**




మదనపల్లె (ప్రజా సీమ) : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో ఇంజినీర్ల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పునాది మరియు అనువర్తనాలు అనే అంశంపై 3 రోజుల ఆన్‌లైన్ సమ్మర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి శనివారం ఒక పట్టణంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం జూన్ 10 నుండి 12,2026 వరకు జరుగుతుందని,ఈ శిక్షణ కార్యక్రమం గ్రాడ్యుయేట్ స్థాయి మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) స్థాయి విద్యార్థులకు,ముఖ్యంగా ప్రారంభ స్థాయి వారికి అనుకూలంగా రూపొందించబడిందన్నారు.ఇందులో పాల్గొనే విద్యార్థులు కృత్రిమ మేథస్సు ద్వారా కంటెంట్ సృష్టి,సింపుల్ వెబ్‌సైట్ నిర్మాణం,కృత్రిమ మేథస్సు ఎలా పనిచేస్తుందో అవగాహన,ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ప్రాథమిక కోడింగ్ మరియు ఆటోమేషన్ వంటి అంశాలలో ప్రాయోగిక జ్ఞానాన్ని పొందగలరన్నారు.ఇందులో భాగంగా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడు పేయ్యాల,ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.వి.వరప్రసాద్,కో-ఆర్డినేటర్లు విడుదల చేశారు.

# రాటకొండ సీతమ్మ మృతికి కాంగ్రెస్ నేత రెడ్డీ సాహెబ్ నివాళి



మదనపల్లె (ప్రజా సీమ) : నిమ్మనపల్లె సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె. వెంకటేష్ మాతృమూర్తి రాట కొండ సీతాదేవి వయోభారంతో శనివారం కన్నుమూశారు.ఈ నేపథ్యంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ నిమ్మనపల్లి మండలం,ఆచార్లపల్లిలో సీతాదేవి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ సీతమ్మ మృతి బాధాకరమని,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని,ఆర్.జె. వెంకటేష్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రెవెన్యూ సంఘం మదనపల్లె డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష,కార్యదర్శులుగా ఏ.విద్యాసాగర్,టి.బాలాజీ - ఎన్నికల అధికారిగా జిల్లా సెక్రటరీ ఆర్.ఎం.బాబ్జీ**







మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(ఏపీ ఆర్ఎస్ఏ) మదనపల్లె డివిజన్ నూతన కమిటీ ఎన్నికలు శనివారం సబ్ కలెక్టరేట్‌లో జరిగాయి.మదనపల్లె డివిజన్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏ.విద్యాసాగర్ (పీటీయం డిప్యూటీ తహసీల్దార్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యదర్శిగా టీ.బాలాజీ (బి.కొత్తకోట ఆర్ఎస్‌డీటీ),కోశాధికారిగా కే.భరత్ (పెద్దమండ్యం ఎంఆర్ఐ),అసోసియేట్ అధ్యక్షులుగా డిప్యూటీ తహసీల్దార్ ఏ.గురుప్రసాద్ మదనపల్లె హెచ్ఎన్ఎస్ఎస్ యూనిట్-1),వైస్ ప్రెసిడెంట్-1గా కే.ధనుంజయులు (కురబలకోట తహసీల్దార్),వైస్ ప్రెసిడెంట్-2గా డిప్యూటీ తహసీల్దార్ డి.శాంతమ్మ (మదనపల్లె హెచ్ఎన్ఎస్ఎస్ యూనిట్-1),వైస్ ప్రెసిడెంట్-3గా ఎన్.ఫిరోజ్‌ఖాన్,(మదనపల్లె సీఎస్ డీటీ),జాయింట్ సెక్రటరీ-1గా ఎస్.ఇమ్రాన్ (ములకలచెరువు ఎంఆర్ఐ),జాయింట్ సెక్రటరీ-2గా ఎస్.వసీం అహ్మద్ (రామసముద్రం ఎంఆర్ఐ),జాయింట్ సెక్రటరీ-3గా జి.సాయితరుణ్ (సబ్ కలెక్టరేట్ జేఏ),ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్-1గా ఏ.మహేష్ (పీటీఎం జేఏసీఏ),ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్-2గా ఓ.అనంతలక్ష్మీ (నిమ్మనపల్లె ఎంఆర్ఐ),ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్-3గా ) జీ.శ్రావణ్ (సబ్ కలెక్టరేట్ ఓఎస్),ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్-4గా కే.మల్లీశ్వరి (మదనపల్లె జేఏసీఏ) ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా అన్నమయ్యజిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.ఎం.బాబ్జీ వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మదనపల్లె డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక కావడం శుభపరిణామమన్నారు.నూతన కమిటీ 2026-2028 రెండేళ్లు సేవలు అందిస్తుందన్నారు.నూతన కమిటీ కార్యవర్గసభ్యులకు అన్నమయ్యజిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరపున అభినందనలు తెలిపారు.ఎన్నికైన నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.మదనపల్లె డివిజన్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌కు మదనపల్లె మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు.

# ఎబిఎపి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక



రాజంపేట (ప్రజా సీమ): అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ జిల్లా అధ్యక్షునిగా రాచురి మురళీధర్ ని ఎన్నుకున్నట్లుగాదూర్రా జాతీయ సలహాదారుడు ఏనుగుల బాలాంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక అన్నమాచార్య అకాడమీ స్కూల్ నందు జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశం మరియు ఎన్నికలలో ఎన్నికల అధికారిగా తమిళనాడు నుండి ఎ. మణి, ఎన్నికల పరిశీలకుడుగా నెల్లూరు నుండి చీ. రంగరాజు పాల్గొని ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో సభ్యులు ఏకగ్రీవంగా నందలూరుకి చెందిన రాచూరి మురళీధర్, కార్యదర్శిగా రాజంపేటకు చెందిన తేజం రవి చంద్ర ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనగాదూర్రా విధివిధనాలు, సేవ కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లోగాదూర్రా రాష్ట్ర జాయిన్ సెక్రటరీ తోట శివ శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోయ మోహన్,జిల్లా కార్యవర్గ సభ్యుడు ముమ్మడిశెట్టి సుధాకర్, కొమ్మాన రవీంద్రరెడ్డి, మాడపూరి కార్తీక్, ఆర్ల నాగార్జున, గుండ్లూరు సురేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# కడప-చెన్నై జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ సీతారాంపేట బ్రిడ్జ్‌పైసాంకేతిక లోపంతోఆగిపోయిన లారీ..వాహనదారులకు తీవ్రఇబ్బందులు





పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: కడప-చెన్నై జాతీయ ప్రధాన రహదారిపై సీతారాంపేట బ్రిడ్జ్ వద్ద భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సాంకేతిక లోపంతో ఒక భారీ లారీ బ్రిడ్జి పైన రహదారి మధ్యలో ఆగిపోవడంతో రెండు వైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లారీ అకస్మాత్తుగా పనిచేయకపోవడంతో చెన్నై వైపు వెళ్తున్న భారీ వాహనాలు, ప్రయాణికుల వాహనాలు దీర్ఘ క్యూలలో నిలిచిపోయి తీవ్ర అసౌకర్యానికి గురయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్సై చిన్న రెడ్డప్ప వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించే చర్యలు చేపట్టారు. పోలీసులు వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం జేసీబీ సహాయంతో నిలిచిపోయిన లారీని రహదారి అంచుకు తరలించి, ట్రాఫిక్‌కు అడ్డంకులు తొలగించారు. పోలీసుల వేగవంతమైన చర్యలతో కొద్ది సేపట్లో ట్రాఫిక్ సమస్య పూర్తిగా పరిష్కారమై, వాహనాల రాకపోకలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. స్థానికులు, వాహనదారులు పోలీసుల తక్షణ స్పందించి చర్యలు చేపట్టినందుకు ఎస్సై చిన్న రెడ్డప్ప వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలి

**- టిడిపి సీనియర్ నేత జయరామిరెడ్డికీ విన్నపం**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: స్థానిక పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం, దస్తగిరి స్వామి దర్గా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని ఆ గ్రామస్తులు టిడిపి సీనియర్ నేత జయరామిరెడ్డికీ విన్నవించారు. శనివారం ఆ గ్రామంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వర్షకాలం, మిగతా సందర్భాల్లో సరైనా రహదారి లేనందున భక్తులు, వృద్ధులు, చిన్న పిల్లల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపి రహదారి ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజలు జయరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన రహదారి ఏర్పాటుతో పాటు తాగునీటి సమస్య తలెత్తకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత శివకృష్ణారెడ్డి, హరికుమార్ రెడ్డి, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# మంగంపేట ఏపిఎండీసీ యూనియన్ నేతపై పోలీసు వేధింపులు మానుకోండి..



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు (ప్రజా సీమ ) :ఏపీఎండిసి మంగంపేట బెరైటీస్ యూనియన్ (సిఐటియు) నేత ఆర్. వెంకటేష్ పై పోలీసు వేధింపులు మానుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. జయచంద్ర, టి సుబ్రహ్మణ్యం, రైల్వే కోడూరు కార్యదర్శి చంద్రశేఖర్ లు ఏఎస్పి రవి మనోహరాచారి కి విజ్ఞప్తి చేశారు. శనివారం నాటి ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఎస్పీ రవి మనోహరాచారిని సిఐటియు నేతల బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీతో నేతలు మాట్లాడుతూ ఏపీఎండిసి మంగంపేట బెరైటీస్ పరిశ్రమ పరిరక్షణ కొరకు, కార్మికులను పర్మినెంట్ చేయటంపై సిఐటియు నేత వెంకటేష్ రాజీ లేకుండా గట్టిగా పోరాడుతున్నారని, ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు పరిశ్రమలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. వెంకటేష్ జోక్యాన్ని, సిఐటియు పోరాటాలను సహించలేని స్థానిక అధికార పార్టీ నేతలు కొందరు పెద్దల సహకారంతో పోలీసుల పై వత్తిడి తెచ్చి తమ నాయకుడు వెంకటేష్ పై పోలీసులు ద్వారా వేధింపులకు పాల్పడుతున్నారని ఏఎస్పీకి వివరించారు. ఏపీఎండిసికి అనుబంధంగా పలువురు జీవనోపాధి పొందుతున్నారని, రైల్వే కోడూరు ఆర్థిక వ్యవస్థ ఏపిఎండిసి పరిరక్షణకు లింకై ఉందని ప్రస్తుత విధానాల ఫలితంగా ఏపిఎండిసి లోని నిల్వలు వేగంగా అయిపోయే పరిస్థితి ఉందని, ఇదే కొనసాగితే దీనిని నమ్ముకుని జీవిస్తున్న వేలాది కుటుంబాలు తీవ్ర సంక్షోభంలోకి పోతాయని ఏఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమ మనుగడ రైల్వే కోడూరు భవిష్యత్తుకు ముడిపడి ఉన్నదని వివరించారు. ఈ సమస్యపై సిఐటియు ఆధ్వర్యంలో మిల్లు యజమానులతో కలిసి కార్మికులు, కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని... సమస్య పరిష్కారానికి తోడ్పడకుండా అధికార పార్టీ నేతలు ఉద్యమాల్లో చురుగ్గా ఉన్న నేతలను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని, సంబంధం లేకపోయినప్పటికీ ... ఎప్పుడో జరిగిన కొన్ని ఘటనలను వాటికి కారకులుగా నేతలను చూపుతూ వారి కుటుంబాలను భయభ్రాంతులు కావడానికి పోలీసులు కారకులవుతున్నారని, అధికార పార్టీ నాయకులు అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్న అసాంఘిక శక్తులకు పోలీసు శాఖ నుంచి ఎటువంటి సహకారం అందించవద్దని, నిజాయితీ గలిగిన కార్మిక సంఘాల నేతల పట్ల అకారణంగా వేధింపులకు పాల్పడవద్దని కందారపు మురళి ఎఎస్పీ రవి మనోహరాచారికి సూచించారు. ఏఎస్పి రవి మనోహరాచారి మాట్లాడుతూ సమస్యను ఎస్పీ సుబ్బరాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తోడ్పడుతామని, అక్రమ కేసులు, తప్పుడు వ్యవహారాలను తాము సహించబోమని కఠినంగా వ్యవహరిస్తామని సిఐటియు నేతలకు హామీ ఇచ్చారు. టి. సుబ్రమణ్యం, సిఐటియు జిల్లా కార్యదర్శి, తిరుపతి.

# శోభాయమానంగా సాగిన హనుమాన్ శోభాయాత్ర

## - కుల,మత,రాజకీయాలకు అతీతంగా పాల్గొన్న నేతలు,ప్రజలు
## - ఆధ్యాత్మికతకు అద్దం పట్టిన బైక్ ర్యాలీ





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె పట్టణంలో హనుమాన్ శోభా యాత్ర,బైక్ ర్యాలీ ఆధ్యాత్మికతకు అద్దం పట్టింది.శనివారం స్థానిక మదనపల్లె పట్టణం సొసైటీ కాలనీ రామాలయం నుంచి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్రలో కుల,మత,రాజకీయాలకు అతీతంగా నాయకులు,పుర ప్రజలు పాల్గొని దేశభక్తిని దైవభక్తిని చాటిచెప్పారు.ఈ శోభాయాత్రలో హనుమాన్ ధ్వజాలను పట్టణ పురవీధుల్లో మెరిశాయి.హనుమాన్ జయంతివేడుకల్లో భాగంగా,అత్యంత వైభవంగా కొన సాగింది.హనుమాన్ శోభాయాత్ర మత సామరస్యానికి వేదికగా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది.పట్టణంలో శోభాయాత్రను పురస్కరించుకొని ప్రజల రాకపోకలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా పోలీసులు వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలలో పంపించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.అలాగే గత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా బందోబస్తును పర్యవేక్షించారు.?మదనపల్లెలో కన్నులపండువగా కొనసాగిన హనుమాన్ శోభాయాత్ర జై హనుమాన్,జై శ్రీరామ్ నామ స్మరణలతో మారుమోగింది.పెద్దఎత్తున భక్తులు,ప్రజలు పాల్గొన్న ఈ యాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఉత్సాహంగా సాగింది.?రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా,బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, బిజెపి నాయకులు,శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గంగారపు నవీన్ కుమార్ చౌదరి,బిసిహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్,గోల్డెన్ వ్యాలీ కళాశాల చైర్మన్ రమణా రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు,బండి ఆనంద్,టిడిపి పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,బర్నేపల్లి రవికుమార్,పూల నాగరాజు,సింహం శ్రీకాంత్,వరదారెడ్డి నారద రెడ్డి,మార్పురి నాగార్జున బాబు,ప్రభు కురబ గౌడ్,మహబూబ్ ఖాన్,జి.వి.నాయుడుతోపాటు అన్నివర్గాల నాయకులు,ప్రజలు ఇందులో పాల్గొని జై శ్రీరామ్ నినాదాలతో పట్టణం కాషాయమయమైంది.క్రమశిక్షణతో సాగిన ఈ ఊరేగింపులో యువత పెద్దఎత్తున పాల్గొని హనుమాన్ ధ్వజాలను ప్రదర్శించారు.?మత సామరస్యానికి ప్రతీకగా హిందూ,ముస్లిం ఐక్యత ?చాటి చెప్పింది. ?

# వెలుగు సంస్థలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## - వైదేహి ఆసుపత్రి ప్రముఖ వైద్యులచే పరీక్షలు





మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల ప్రాంగణంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బెంగళూరు వైట్ ఫీల్డ్ లోని వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో శనివారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్యశిబిరానికి ముఖ్య అతిథులుగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డాన్స్ రెడ్డిశేఖర్,గ్రీన్ హార్ట్ సేవా సంస్థ అధ్యక్షులు కోన భాస్కర్,యంగ్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు తగాది రాజశేఖర్,సభ్యులు లక్ష్మిలు విచ్చేశారు.ఇందులో భాగంగా వైదేహి హాస్పిటల్ బెంగుళూరు నుండి డాక్టర్ రిత్విక్ సర్జన్,డాక్టర్ సాయినాథ్ జనరల్ సర్జన్,డాక్టర్ టిన్ను ఈ.ఎన్.టి స్పెషలిస్ట్,డాక్టర్ గగన్ ఆర్థోపెడిక్ డాక్టర్స్ అందరు పాల్గొని గుండె,క్యాన్సర్,బి.పి,షుగర్,కీళ్ళు,ఎముకలు,కిడ్నీ,గ్యాస్ట్రో ఎంట్రాలజీ,ఈ.ఎన్.టి వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న దివ్యాంగులు,వృద్దులు,ప్రజలకి వైద్యపరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను అందజేశారు.ల్యాబ్ టెక్నీషియన్ సబిన్ ఎకో పరీక్షలు నిర్వహించారు.ముఖ్యంగా ఎన్.టి.ఆర్ వైద్యసేవ మరియు ఆయుష్మాన్ భారత్ పథకాల కింద అర్హులైన వారికి ఉచిత శస్త్రచికిత్సలు చేస్తామని నిర్వాహకులు ప్రకటించారు.రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.చివరగా వైద్యులను శాలువాతో సత్కరించి మొమెంటోలను అందజేశారు.అనంతరం విందులో అందరూ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైదేహి హాస్పిటల్,బెంగుళూరు నుండి డాక్టర్ రిత్విక్ సర్జన్,డాక్టర్ సాయినాథ్ జనరల్ మెడిసిన్,డాక్టర్ టిన్ను ఈఎన్టీ,డాక్టర్ గగన్ ఆర్థోపెడిస్ట్,యంగ్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పాలనపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం

## - డా.తులసిరెడ్డి




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో 73.5 శాతం సంతృప్తి స్థాయి ఉందని కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. రైతుల్లో ప్రభుత్వం పట్ల వంద శాతం అసంతృప్తి ఉందన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదని, ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పంటల బీమా పథకం అమలు కావడం లేదన్నారు. వ్యవసాయం దండగనే వాతావరణం వచ్చిందన్నారు. అలాగే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఆడబిడ్డలు, ఆయా వర్గాల ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తిలో ఉన్నారన్నారు. 12వ పిఆర్సి వేయలేదని, ఐఆర్ ప్రకటించలేదని, 4 డీఏలు పెండింగ్లో ఉన్నాయని, రూ.35 వేల కోట్లు పెండింగ్ బకాయిలు ఉన్నాయన్నారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఆర్థిక సహాయం చేస్తామని, ఆడబిడ్డ నిధి కింద నెలకీ రూ.1500 లు ఆర్థిక సాయం చేస్తామని సూపర్ సిక్స్ పథకాల్లో పెర్కొని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని చెప్పి 22 నెలలైన అమలుకు నోచుకోలేదన్నారు. వీటన్నింటినీ పట్ల ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉందని తులసిరెడ్డి అన్నారు.

# అనాద శవానికి అంత్యక్రియలు నిర్వహించిన భోళాశంకర్ సేవా సమితి



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు (ప్రజా సీమ )కోడూరు నియోజకవర్గానికి చెందిన భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మందల నాగేంద్ర ఆధ్వర్యంలో అనాధ శవానికి దహన క్రియలు నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎక్కడ ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన మేమున్నామంటూ ముందుకు వచ్చి దాతల సహాయంతో ఆదుకుంటూ కుల -మత -వర్గ- ప్రాంత భేదాలు లేకుండా సమస్య తెలుసుకున్న వెంటనే మేమున్నాము అంటూ సేవలో ముందుటున్న భోళాశంకర్ సేవా సమితి పట్టణంలోన చిట్వేల్ రోడ్డు వద్ద గల బాలికల పాఠశాల వద్ద శనివారం ఉదయం 10 గంటల సమయంలో బిక్షాటన చేసే అనాధ వ్యక్తి చనిపోయారన్న విషయం తెలుసుకున్న భోళా శంకర్ సేవాసమితి అక్కడికి చేరుకుని, విషయాన్ని రైల్వే కోడూరు పోలీసు వారికి పంచాయతీ సిబ్బందికి తెలియజేశారు మృతిని వ్యక్తిగత విచారణలో తెలుసుకున్న అనంతరంసబంధిత అధికారుల నుండి అనుమతులు తీసుకుని అనాధ శవంగా హిందూ సాంప్రదాయం ప్రకారం అనాధ శవానికి గౌరవ మర్యాదలతో దహన సంస్కారం నిర్వహించారు ఈ సందర్భంగా బోలాశంకర అధ్యక్షుడు వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర మాట్లాడుతూ గత ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో భోళాశంకర్ సేవా సమితి స్థాపించడం జరిగిందని ఎక్కడ ఎవరికి ఏ సమస్య వచ్చినా, వెంటనే తాము స్పందిస్తామని దాతలు కూడా ఈ సందర్భంగా మాకు సహకరించడం మంచి పరిణామమని ఇప్పటివరకు 26 అనాధ పార్థీవ దేహాలకు, మరణించిన వారి గౌరవ మర్యాదలకు భంగం కలగకుండా దహన సంస్కారాలు నిర్వహించామని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ఏమాత్రం వెనుకాడబోమని తెలియజేశారు కార్యక్రమంలో చెన్నం శెట్టి రమేష్ బాబు మందల ప్రమోద్ రత్నయ్య మాజీ సర్పంచ్ బుడిగి శివయ్య పాల్గొన్నారు

# ఏపీపీ గణపతిని సన్మానించిన చల్లపల్లె,డాక్టర్ ఎన్.సేతు



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లెలోని ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా న్యాయవాది జె.గణపతి నియమితులయ్యారు.ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫ్ హోమ్ ఉత్తర్వుల మేరకు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఏపీ రామకోటేశ్వర రావు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో శనివారం బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,విజయభారతి విధ్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,బిజెపి నాయకులు ఆకుల కృష్ణమూర్తి,బర్నెపల్లి రవి,పూల నాగరాజు,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,ప్రధాన ఉపాధ్యాయుడు మహేష్ తదితరులు గణపతికి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి వేంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని బహూకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా సుదీర్ఘ అనుభవం కలిగిన గణపతి ఏపీపీగా ప్రజలకు సత్వర న్యాయం అందించాలని ఆకాంక్షించారు.క్లిష్టమైన కేసులను పరిష్కరించగల గణపతిని ఏపీపీగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎపిపిగా బాధితుల పక్షాన అండగా నిలబడి వారికి సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆకాంక్షించారు.

# సాఫ్ట్ బాల్ క్రీడ లో అద్భుత అవకాశాలు

## - అట్టహాసంగా ప్రారంభం అయిన ఇంటర్ జోనల్ సాఫ్ట్ బాల్ పోటీలు

## - పోటీలు ప్రారంభించిన గంటా శ్రీనివాస రావు,కూన రవికుమార్

## - పాల్గొన్న సౌత్,ఈస్ట్,వెస్ట్ ,నార్త్ రాష్ట్రాల క్రీడాకారులు















ఏపీ బ్యూరో(ప్రజా సీమ)సాఫ్ట్ బాల్ క్రీడ తో అద్భుత అవకాశాలు ఉన్నాయని, ఇండియాలో అన్ని ప్రాంతాలలో ఈ క్రీడ తెలియకపోయినా ఒక్కసారి ఈ క్రీడ గురించి తెలుసుకుంటే భవిష్యత్తులో ఎవ్వరు ఈ క్రీడను వదిలిపెట్టరని, అటువంటి క్రీడకు ఆతిథ్యం ఇచ్చేందుకు భీమునిపట్నం (భీమిలి) సిద్ధమవడం చాలా ఆనందంగా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలియజేశారు. శనివారం 11 వ ఇంటర్ జోనల్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలు భీమిలి ఫుట్ బాల్ క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆముదాలవలస ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ కూన రవికుమార్, ఇండియన్ సాఫ్ట్ బాల్ సెక్రటరీ ప్రవీణ్ అనౌకర్, ఇండియన్ సాఫ్ట్ బాల్ జాయింట్ సెక్రెటరీ శోభన్ బాబు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ సుర శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు గౌరవ వందనాన్ని ముఖ్య అతిథులు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ క్రీడ చూడడానికి క్రికెట్ మాదిరిగా ఉన్న, అందులో ఉన్న నిబంధనలు చూస్తే ఆట కంటే నిబంధనలు అర్థం చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని, ఒక్కసారి సాఫ్ట్బాల్ క్రీడ పై మక్కువ పెరిగితే జీవితంలో ఈ క్రీడను వదిలిపెట్టరని, భారతదేశంలో సాఫ్ట్ బాల్ క్రీడకు దేశం లో మంచి క్రీడాకారులు ఉన్నారని వారి భవిష్యత్తు బంగారమయం అవుతుందని, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో సాఫ్ట్ బాల్ క్రీడాకారులు చాలామంది ఉద్యోగాలు సంపాదించారని, భవిష్యత్తులో కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ క్రీడకు అన్ని సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని వారు తెలియజేశారు. ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, క్రీడల ద్వారానే భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించవచ్చని, ముఖ్యంగా క్రీడాకారులు కృషి పట్టుదలతో దేశం గర్వించే క్రీడాకారులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. దేశంలో నుండి నాలుగు జోన్ల క్రీడాకారులు ఈ పోటీల్లో తలపడుతున్నారని ఎవరు గెలిచినా దేశం గెలిచినట్లు, క్రీడాకారులు విజయం సాధించినట్లు, సాఫ్ట్బాల్ జట్లు విజయం సాధించినట్లు భావించాలని, క్రీడలకు మన తన అనే భావం లేదని, అందుకే ప్రతి క్రీడాకారుడికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, ఆ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, భవిష్యత్తులో సాఫ్ట్బాల్ క్రీడకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ కన్వీనర్ ఎం.వి రమణ మరియు వివిధ జిల్లాల సెక్రటరీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలు తెలిసిన నాయకుడు చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలి -ఎమ్మెల్యే రాము పిలుపు

## -గుడివాడలో 40 మంది బాధితులకు రూ.36 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



(ప్రజా సీమ):గుడివాడ, మే 9 : పేద, మధ్యతరగతి వర్గాల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కష్టాల్లో అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 40 మంది బాధిత లబ్ధిదారులకు మంజూరైన రూ.36 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన కుమార్తె ప్రత్యూష, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము అందజేశారు.చెక్కులు అందుకున్న బాధిత కుటుంబాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో ఆదుకున్న కూటమి ప్రభుత్వానికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు ఉద్వేగంగా పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, "చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం నుండి పేద, మధ్యతరగతి వర్గాలకు సహాయం అందుతుండడం నిజంగా గొప్ప విషయం అన్నారు.ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథానికి నిదర్శనం" అని అన్నారు.మన కష్టకాలంలో అప్పులు చేసి, ఆస్తులు తాకట్టు పెట్టి ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. కేవలం కూటమి ప్రభుత్వ 23నెలల పాలనలో ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే రూ.6 కోట్ల మేర సీఎం సహాయనిధి పంపిణీ చేశామని ,ఇది గతంలో ఎన్నడూ చూడని రికార్డు" అని గుర్తు చేశారు.పేదల కష్టాలు, కన్నీళ్లు తెలిసిన గొప్ప వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పడుతోందనీ పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రజలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వానికి మనమందరం అండగా నిలవాలనీ, ప్రతి ఒక్కరూ సీఎం చంద్రబాబు మద్దతుగా నిలిచి ఆశీర్వదించాలి" అని ఎమ్మెల్యే రాము ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదనీ, ఒక భరోసా అన్నారు. ప్రజల కష్టంలో ప్రభుత్వం ప్రజల వెన్నంటే ఉందనే నమ్మకాన్ని కలిగించే కార్యక్రమం. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా నిజమైన బాధితులకు చేరేలా పారదర్శకంగా పనిచేస్తున్నాం" అని ఆయన అన్నారు. జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ, నందివాడ, జబీన్,కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోషకాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించిన ఎ.ఎన్.ఆర్ సెట్ ఎన్ఎస్ఎస్ యూనిట్







(ప్రజా సీమ)గుడివాడ, మే 9: అక్కినేని నాగేశ్వరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఎ.ఎన్.ఆర్ సెట్ కళాశాలలో ఎన్.ఎన్.ఎన్. యూనిట్ ఆధ్వర్యంలో పోషకా హారం -- ఆరోగ్యకర జీవనానికి ఆధారంఅనేఅంశంపై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంనుండి ప్రారంభమైన ర్యాలీ సమీప ప్రాంతాల్లో కొన సాగింది. విద్యార్థులు పోషకాహారం అవసరం, సమతుల్య ఆహారం ప్రాముఖ్యత, జంక్ ఫుడ్ దుష్ప్రభావాలపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆరిగ రామారావు మాట్లాడుతూ, యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, పాలు, ప్రోటీన్ పదార్థాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.ఎన్.ఎ. ప్రసాద్ మరియు కోఆర్డినేటర్ వి. సత్య శైలజ మాట్లాడుతూ, సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన పోషకాహార పోస్టర్లు, ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కే. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుంది

## -మాజీ మంత్రి కొడాలి నాని





మే 9(గుడివాడ): రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందనీ మాజీ మంత్రి కొడాలి నాని అన్నారు. గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ పట్టణ మైనార్టీ విభాగం నూతన కమిటీ సభ్యులను మాజీ మంత్రి కొడాలి నాని శనివారం అభినందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పట్టణ అధ్యక్షుడిగా ఖాదర్ బేగ్, యువజన విభాగం అధ్యక్షుడిగా అబ్దుల్ రజాక్, వర్కింగ్ ప్రెసిడెంట్గా కరిముల్లా బేగ్ లకు వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం అబూ, పార్టీ నేతలతో కలిసి కొడాలి నాని నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ, "గుడివాడ పట్టణంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో మైనార్టీ సోదరుల సంక్షేమానికి చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మైనార్టీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని, నవరత్నాలతో పాటు మైనార్టీల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చి ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చారనీ కొనియాడారు. ఆ విశ్వాసాన్ని కాపాడుకుంటూ ప్రతి మైనార్టీ సోదరుడి గడప వరకు పార్టీని తీసుకెళ్లాలి" అని సూచించారు.రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ మాట్లాడుతూ వైఎస్ జగన్ పాలనలోనే మైనార్టీలకు నిజమైన న్యాయం జరిగిందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో మైనార్టీ యువతకు పెద్దపీట వేశారన్నారు. మౌలానా ఆజాద్ టోఫెల్ ఫెలోషిప్‌లు, దుకాన్-మకాన్, షాదీ తోఫా వంటి పథకాలతో ప్రతి మైనార్టీ కుటుంబాన్ని ఆదుకున్నారనీ,ఆ మేలును మరువకుండా జగనన్న వెంట నడవాలి" అని అన్నారు.జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం అబూ మాట్లాడుతూ మైనార్టీ సోదరుల హక్కుల కోసం, అభివృద్ధి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. జగనన్న పాలనలో మనకు దక్కిన గౌరవం, పదవులు, సంక్షేమం ఏ ప్రభుత్వంలోనూ రాలేదన్నారు. గుడివాడ నూతన కమిటీ ఆ స్ఫూర్తితో పనిచేసి ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయాలి" అని పిలుపునిచ్చారు.

# అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

## - గర్భిణికి అండగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు, మే 8: తణుకు పట్టణంలో అర్ధరాత్రి సామాన్య వ్యక్తిలా బైక్‌పై పర్యటించిన తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఆరిమిల్లి రాధాకృష్ణ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బందితో మాట్లాడి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
దినపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక












# మనసును హత్తుకుంటూ మళ్లీ 90లలోకి

## మే 15న వస్తున్న హార్ట్ టచింగ్ మూవీ!

- యదార్థ సంఘటనల ఆధారంగా 'దూరదర్శిని'
- దూరదర్శిని కలిపిన ప్రేమకథ
- దూదర్శిని సినిమాతో హీరో గా మారిన నటుడు సువిక్షత్

రాయచోటి (ప్రజా సీమ) : గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి, ఎటువంటి సినిమా నేపథ్యం లేకుండా టాలీవుడ్‌లో హీరోలుగా నిలదొక్కుకున్న వారు చాలామంది ఉన్నారు. వారి ప్రయాణం స్ఫూర్తిదాయకం.ఆ కొంతమంది ప్రముఖుల ఉదాహరణలలో ఒకరు అన్నమయ్య జిల్లాలోని ఒక గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన సువిక్షత్ బొజ్జా దూరదర్శిని మూవీ ద్వారా ఇండస్ట్రీలోకి ప్రవేశించి చిత్రంతో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకకోవడానికినీ నెల 15 న మన ముందుకు వస్తున్నారు అన్నమయ్య జిల్లా గాలి వీడు మండలానికి చెందిన నూతన హీరో సువిక్షత్ బొజ్జా.. ఒక సాధారణ మధ్యతరగతి రైతు కుటుంబం నుండి వచ్చి, సినిమాల మీద మోజుతో హైదరాబాద్ ఫిలింనగర్ కెళ్ళి ఆ తర్వాత దూరదర్శిని మూవీ లో హీరోగా ల టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడానికి మన ముందుకు వస్తున్నారు సువిక్షత్ బొజ్జా... గ్రామీణ ప్రాంతం నుండి హైదరాబాద్ కి వచ్చి హీరో స్థాయికి ఎదిగాలని దూదర్శిని ..కలిపింది ఇద్దరిని..ఉపశీర్షికతో ఈ నెల మే 15 న వరల్డ్ వైడ్ రిలీజ్ తో మీ ముందుకు వస్తున్నారు హీరో సువిక్షత్.... గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి ఎదురయిన సవాళ్లు, సినిమా పరిశ్రమలో పరిచయాలు లేకపోవడం భాష, యాసలో స్పష్టత కోసం ప్రయత్నించడం.ఆర్థికపరమైన ఇబ్బందులు.అయినప్పటికీ, తమ నటన కష్టపడే తత్వం మరియు మంచి కథను ఎంచుకోవడం ద్వారా గ్రామీణ నేపథ్యం ఉన్న అన్ని అధిగమించిన సువిక్షత్ ప్రస్తుతం సినిమాలో సత్తా చాటి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాము. మళ్లీ 90లలోకి తీసుకెళ్తున్న 'దూరదర్శిని'.మే 15న వస్తున్న హార్ట్ టచింగ్ మూవీ!

కొన్ని సినిమాలు ఎంటర్ టైన్ మెంట్ ఇస్తాయ్.మరికొన్ని సినిమాలు మర్చిపోయిన జ్ఞాపకాలను గుర్తు చేస్తాయి. కాని మా సినిమా మాత్రం మీ గుండెల్ని పిండేసి కళ్ళలో నీళ్ళు పెట్టిస్తాయ్ అంటుంది 'దూరదర్శిని' సినిమా టీమ్.

**మే 15న వరల్డ్ వైడ్ గా రిలీజ్**

వారాహ మూవీ మేకర్స్ పతాకంపై సువిక్షిత్, గీతికా రతన్ జంటగా నటిస్తున్న ఈ సినిమాకి కార్తికేయ కొమ్మి దర్శకత్వం వహిస్తున్నారు.ఇక జయ శంకర్ రెడ్డి.ఎం, పాటిమీది సంతోష్ నిర్మించిన ఈ 'ఫీల్ గుడ్ లవ్ ఎంటర్‌టైనర్' మే 15న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అవుతుండటం విశేషం.ఇక ఈ సందర్భంగా హైదరాబాద్‌లో 'చిత్రలహరి మీట్'లో మూవీ టీమ్ షేర్ చేసుకున్నవిశేషాలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయ్.

**ఒక హృదయ విదారకమైన యదార్థ గాథ..**

ముఖ్యంగా ఈ సినిమా కథ వెనుక ఉన్న అసలు నిజాన్ని హీరో సువిక్షిత్ రివీల్ చేస్తూ చెప్పిన మాటలు అందరికి షాక్ ఇచ్చాయ్.అరుణాచలంలో తాను గిరి ప్రదక్షిణ చేస్తున్నప్పుడు ఓ వృద్ధుడు అడుక్కుంటూ అడుక్కుంటూ కనిపించాడని, ఆయనతో మాట్లాడినప్పుడు తెలిసిన ఒక హృదయ విదారకమైన యదార్థ గాథే ఈ సినిమా అని చెప్పుకొచ్చాడు సువిక్షిత్. అసలు ఎందుకు కన్నకొడుకు వల్లే ఒక తండ్రికి అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ఆయన మానసిక స్థితి అలా ఎందుకు మారిపోయింది? అనే పాయింట్ చుట్టూ అల్లుకున్న ఈ కథ ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుందని కాన్ఫిడెన్స్ వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఈ సినిమా చూసి ఎవరైనా ఏడవకుండా థియేటర్ బయటకు వస్తే వారి లైఫ్‌ను తానే సెటిల్ చేస్తానని ఒక క్రేజీ ఛాలెంజ్ విసరడం ఇక్కడ గమనార్హం.

**ప్రేక్షకులకు ఖర్చీఫ్ కూడా ఫ్రీ**

"మా సినిమా టికెట్‌తో పాటు ప్రేక్షకులకు ఖర్చీఫ్ కూడా ఫ్రీగా ఇస్తాం, ఎందుకంటే ఎమోషన్‌ను ఆపుకోవడం ఎవరి వల్లా కాదు" అని ఆయన అన్న మాటలు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయనే చెప్పాలి.ఇక దర్శకుడు కార్తికేయ మాట్లాడుతూ, ఇది కేవలం యూత్ కి నచ్చే లవ్ స్టోరీ మాత్రమే కాదని, అటు పేరెంట్స్ కి , ఇటు సొసైటీకి ఒక మంచి మెసేజ్ ఈ సినిమా ఇస్తుందని తెలిపారు. 90వ దశకంలో జనం 'చిత్రలహరి' ప్రోగ్రామ్ కోసం ఎంతలా ఎదురుచూసేవారో, ఆ రోజుల్లోని స్వచ్ఛమైన భావోద్వేగాలు ఎలా ఉండేవో ఈ సినిమాలో చూడవచ్చని చెప్పారు. సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకులు తమ 'గోల్డెన్ డేస్'లోకి వెళ్లిపోతారని, ముఖ్యంగా క్లైమాక్స్ సన్నివేశాలు చూసిన తర్వాత ఆ ఫీల్ నుంచి బయటకు రావడం ఎవరికైనా కష్టమేనని పేర్కొన్నారు.

**ఈ చిత్రం 'మన ఇంటి పెరుగన్నం'**

ఇక ప్రముఖ నటుడు జెమిని సురేష్ ఈ చిత్రాన్ని 'మన ఇంటి పెరుగన్నం' తో పోల్చడం విశేషం. ఎన్నో ఒడిదుడుకులు దాటుకుని వస్తున్న ఈ సినిమా ప్రేక్షకులను పల్లెటూరి వాతావరణంలో విహరింపజేస్తుందని, ప్రతి ఒక్కరి మనసు అనే యాంటెన్నాను మే 15న 'దూరదర్శిని' వైపు తిప్పాలని ఆయన కోరారు.హీరోయిన్ గీతికా దాస్ మాట్లాడుతూ, ఈ సమ్మర్‌లో ఇది చాలా కూల్ సినిమా అని, ఇలాంటి అరుదైన ప్రేమకథలు టాలీవుడ్ లో చాలా తక్కువగా వస్తాయని చెప్పారు.

మే 15 వరకు వేచి చూడాల్సిందే..ఇక గోదావరి బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ అందమైన కథలో లావణ్య రెడ్డి, కిట్టయ్య, తేజ, బాలరాజు తదితరులు కీలక పాత్రలు పోషించారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన 'దూరదర్శిని -- కలిపింది ఇద్దరిని' మూవీ థియేటర్లలో ఏ స్థాయి సంచలనం సృష్టిస్తుందో చూడాలి. ఆ వృద్ధుడి కథలో ఉన్న అసలు ట్విస్ట్ ఏంటి? దూరదర్శిని ఒక జంటను ఎలా కలిపింది, అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే మే 15 వరకు వేచి చూడాల్సిందే!

# రాజంపేట ప్రజల కోసం నిరంతరం పనిచేస్తా

### - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు







రాజంపేట (ప్రజా సీమ): రాజంపేట ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటానని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే "ఇంటింటికి తెలుగుదేశం పార్టీ వీధి బాట"కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఇంటింటి పర్యటనను రాజంపేట పట్టణంలో కొనసాగిస్తున్నారు. శనివారం నాడు రాజంపేట పట్టణం,సాతపల్లె 10వ వార్డు నందు పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ వీధి బాట కార్యక్రమాన్ని జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. వార్డు నందు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను,సమస్యలను పరిగణనలోకి తీసుకుని వీధి బాట కార్యక్రమం ద్వారా చమర్తి స్వయంగా ఇంటింటికి తిరుగుతూ పరిష్కరించేలా కృషి చేస్తున్నామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. డ్రైనేజీ,రోడ్లు,విద్యుత్ దీపాలు,కరెంట్ పోల్స్,మంచినీరు వంటి మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నామని చమర్తి తెలియజేశారు.

ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా వార్డుల నందు పర్యటిస్తున్నామని,కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి,చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జగన్ మోహన్ రాజు ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షేత్రీయ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు/మాజీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సి. సుధాకర్/పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు/పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు/మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్/మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు/కౌన్సిలర్ చంద్రమౌళి గుగ్గిళ్ళ/మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు/ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్/సీనియర్ నాయకులు మందా శ్రీనివాసులు/వార్డు అధ్యక్షులు చంద్ర/యూనిట్ కన్వీనర్లు మొహమ్మద్ అలీ/బూత్ కన్వీనర్లు ఎద్దులపల్లి బాలాజీ/అంజిబాబు ఆచారి/మన్నూరు పీరు భాష/క్లస్టర్ కో- కన్వీనర్ కట్ట సునీల్/మల్లూరు భరత్/ జడ శివకుమార్ /చెంగారావు/ చెంగయ్య/రాము యాదవ్/కలిసేటి సుబ్బయ్య/సత్యాల హరి/జడ మధు/ కట్టా సునీల్/పెంచలయ్య/సూరేపల్లి మురళీధర్ / మణిరత్నం / కొన్ని రామ్మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# కాకమ్మ కథలు నమ్మే రోజులు పోయాయి

### - ఫేక్ ప్రచారాలతో ఒరిగేదేముంది - వైకాపా ఫేక్ ప్రచారాలు ప్రజల నమ్మరు - ప్రజలకు ఎవరు అందుబాటులో ఉన్నారో ప్రజలకు తెలుసు - టీడీపీ నాయకులు



రాజంపేట(ప్రజా సీమ)ప్రజలు వైసీపీ నాయకులు,మీడియా చెప్పే కాకమ్మ కథలు నమ్మే పరిస్థితిలో లేరనీ టీడీపీ నాయకులు ఎద్దేవా చేశారు. శనివారం వారు పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ నిత్యం ప్రజలకు ఎవరు అందుబాటులో ఉన్నారు,ఎవరు నిరంతరం ప్రజల్లో ఉన్నారు అనేది ప్రజలకు బాగా తెలుసు అని,

ఊర్లో పెళ్లికి ఇతరుల హడావిడి ఎందుకు అనేది అర్థం కావడంలేదని, నిజంగా పని చేయకపోతే పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసుకోవచ్చు అని, పార్టీకి ఒక శాతం కూడా పనిచేయని వారితో పార్టీకి చేటు అని,పెయిడ్ ఆర్టికల్స్ తో డబ్బులు పోవడం తప్ప ఒరిగేదేమీ లేదనీ, ఎవరు ఎలాంటి వారో ఎవరు కబ్జాలు చేశారో, ఎవరు అవినీతికి పాల్పడ్డారు అనేది ప్రజలకు స్పష్టంగా తెలుసు అన్నారు. కొందరు కోవర్టుల శునకానందం కోసం అడ్డదారులు తొక్కితే ఆ దారి వారి పతనానికి నాంది పలుకుతుందనీ, పార్టీలోనే ఉంటూ పార్టీనే భ్రష్టు పట్టించే వ్యవహారాలు చేస్తున్నారనీ, చందమామ కథలు,అబద్ధపు ప్రచారాలు నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదనీ,ప్రతిపక్ష పార్టీగా వైసిపి ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనీ, సీనియర్ నాయకులు అంటూ టిడిపిలో ఉంటూ వైసీపీకి సహకరించేలా వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయనీ హెచ్చరించారు కొందరు నాయకులు తమ స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ప్రయత్నిస్తే ప్రజలే బుద్ధి చెప్తారనీ, పార్టీ అధిష్టానం అన్ని గమనిస్తుంది,అందుకే టిడిపి ఇన్చార్జ్ గా నమ్మకమైన వ్యక్తిని నియమించుకుంది అని, అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తే అక్షింతలు పడతాయని సోషల్ మీడియాలో చిల్లర రాతలు,పెయిడ్ ఆర్టికల్స్ లో వేయిస్తే అంతే దీటుగా సమాధానం చెప్పాల్సింది ఉంటుందన్నారు. పనికిమాలిన పని లేని వారు ప్రజలను బాబోయ్ పులి కథలు చెప్పి నమ్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనీ, పిచ్చి తుగ్లక్ లు ఇంతవరకు చెప్పిన మాటలు విని ప్రజలు కూడా నిజాలను తెలుసుకొని అభివృద్ధి గురించి ఆలోచిస్తూ మన రాజంపేట,మన టిడిపి,మన చమర్తి అని జై కొడుతున్నారని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మార్కెట్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు,రవికుమార్ నాయుడు,గజ్జల నరసింహారెడ్డి, రాజశేఖర్ యాదవ్,పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి, ఒంటిమిట్ట ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, సింగల్ విండో డైరెక్టర్ పరశురాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు







రాజంపేట (ప్రజా సీమ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చందన షాపింగ్ మాల్ అధినేత మావూరి శ్రీనివాసరావు ఆదేశానుసారం రాజంపేట చందన షాపింగ్ మాల్ నందు శనివారం మదర్స్ లవ్ మై ఎక్స్పీరియన్స్ అనే అంశం మీద జూనియర్ సీనియర్ విభాగాల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగం ు6/7/8 తరగతులురి జూనియర్ విభాగం ు1/2/3/4/5 తరగతులురి క్రింద విద్యార్థినీ విద్యార్థులు 110 మంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. వ్యాసరచన కొరకు ఇచ్చిన అంశంపై తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో దీనిలోనైనా వ్యాసం రాయవచ్చు అని నిర్వాహకులు తెలిపిన మేరకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పిల్లలు చక్కగా తమ వ్యాసాలను ఇచ్చిన సమయంలో 0.45 నిమిషాల్లో పూర్తి చేసి ఇచ్చారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పార్టిషన్ సర్టిఫికెట్ తో పాటు ఒక చిరు బహుమతిని కూడా పిల్లలకు వారి తల్లిదండ్రులతో కలిసి ఇచ్చి చందన షాపింగ్ మాల్ వారు అభినందించారు. చందన షాపింగ్ మాల్ వారు మదర్స్ డే అని పురస్కరించుకొని నిర్వహించినందుకు పిల్లలు తల్లిదండ్రులు కూడా చాలా సంతోషించి చందన షాపింగ్ మాల్ మేనేజ్మెంట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన స్టోర్ మేనేజర్ చందన షాపింగ్ మాల్ వారు వారి సిబ్బంది చాలా సంతోషించి మున్ముందు పిల్లల కొరకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేస్తూ పాల్గొన్న పిల్లలకు వారి తల్లిదండ్రులకు చందన షాపింగ్ మాల్ తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు టి వేణుగోపాల్,యూపీ రాయుడు, చాంద్ భాషా,ఏ హనుమంతు,ఓ రాజేంద్రప్రసాద్ ల సహకారంతో నిర్వహించడమైనది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు విజేతలకు బహుమతులు అందజేస్తారని ఈ ఆ విషయం ఫోన్ ద్వారా ముందుగా తెలియజేస్తారని చందన షాపింగ్ మాల్ వారు తెలియజేశారు.

# వేసవి విజ్ఞాన శిబిరాలలో పాల్గొని విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

## – జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



ఉండి, మే 9 : గ్రంథాలయాలలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకోడేరు మండలం పాలకోడేరు శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరీలోని పుస్తకాల నిర్వహణ, విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, వారు అభ్యసిస్తున్న కోర్సులు, క్రీడలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు మొత్తం 40 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరాలలో చిత్రలేఖనం, చెస్, క్యారమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, సింగింగ్, జనరల్ నాలెడ్జ్ తదితర అంశాలలో శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 31 శాఖ గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న ఈ వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేవాలయాల సందర్శనకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో, గ్రంథాలయాలలో పుస్తక పఠనానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. దేవాలయాల ద్వారా మనశ్శాంతి లభిస్తే, గ్రంథాలయాల ద్వారా మనశ్శాంతితో పాటు విజ్ఞానం కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గి, సెల్‌ఫోన్ వినియోగంపై యువత ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని, దీని ప్రభావంతో పఠన అలవాటు తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకుంటే జ్ఞానాన్ని, ఆలోచనా శక్తిని, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. "అక్షర" పేరుతో క్యూఆర్ కోడ్ ఆధారిత గోడపత్రికను ఆవిష్కరించామని, ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈ పోర్టల్‌లో తమ7 పేరు నమోదు చేసుకుని ఎక్కడి నుండైనా తమ వద్ద ఉన్న పుస్తకాలు, పేద విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలను విరాళాలుగా అందించవచ్చన్నారు. దీనివల్ల మరింత మంది దాతలు ముందుకు వచ్చి గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పడే అవకాశం ఉంటుందని చెప్పారు. "అక్షర" స్ఫూర్తితో పాలకోడేరు గ్రామానికి చెందిన కొత్తపల్లి కృష్ణంరాజు మనవడు పుట్టినరోజు సందర్భంగా, అమెరికాలో నివసిస్తున్న తన కుమారుడు కొత్తపల్లి రుషి పాలకోడేరు శాఖ గ్రంథాలయానికి రూ.25 వేల విలువైన పుస్తకాలను విరాళంగా అందించడం అభినందనీయమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం పుస్తకాల దాత తరఫున కొత్తపల్లి కృష్ణంరాజును దుశ్శాలువాతో సన్మానించారు. గ్రంథాలయాలకు పుస్తకాలను విరాళాలుగా అందజేసేవారి పేర్లను గ్రంథాలయంలో బోర్డు ఏర్పాటు చేసి వ్రాయించాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గ్రంథ నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న విజ్ఞాన శిబిరాలకు హాజరై తమ ఆసక్తికి అనుగుణంగా వివిధ కోర్సులను అభ్యసించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గ్రంథాలయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ముందుకు వచ్చి గ్రంథాలయాలకు పుస్తకాలు విరాళంగా అందించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లో గ్రంథాలయాలకు వెళ్లి చదివే అలవాటును పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సెక్రటరీ శేఖర్ బాబు, ఎంపీడీఓ వి.రెడ్డియ్య, తహసీల్దార్ పి.ఎన్.వి.ఎస్.ఎస్ లక్ష్మి, పాలకోడేరు శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ కె.వి.కృష్ణమూర్తి, విద్యార్థిని, విద్యార్థులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాలుగా గర్భిణీలకు సేవలు





(ప్రజా సీమ)అమరావతి, మే 9: రెండు సంవత్సరాలగా గర్భిణీల సేవలో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు మరువలేని వని తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ,బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగులపాటి రమాదేవి,రాజు దంపతుల సహకారంతో శనివారం గర్భిణీలకు వారి సహాయకులకు భోజనంతోపాటు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్న సంకల్పంతో గర్భిణీలకు రెండు సంవత్సరాల నుండి పోషకాహారాన్ని అందిస్తున్న జన చైతన్య సమితి నిర్వాహకులు అభినందనీయులని అన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందించటానికి మంచి మనసుతో ముందుకు వచ్చిన గోగులపాటి రాజు కుటుంబ సభ్యులు ఆదర్శనీయులని అన్నారు. రాజు మాట్లాడుతూ సామాజిక సేవలో జనచైతన్య సమితి దశాబ్దాల కాలంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో జనచైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దాసరి విజయ్ బెన్నిబాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,వాకా ప్రవీణ్ కుమార్,అందే నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. భోజనంతోపాటు కోడిగుడ్లు,యాపిల్ కాయలు,దానిమ్మకాయలు, అరటి పండ్లు,డ్రైఫ్రూట్ లడ్లు, కొబ్బరితో తయారుచేసిన ఉండలు,ఖర్జూర పళ్ళు వేరుశనగ విత్తనాలతో తయారుచేసిన వేరుశనగ ఉండలను పంపిణీ చేశారు.

# గ్రంథాల సెస్ ఎప్పటికప్పుడు చెల్లించాలి




భీమవరం: మే 9, 2026: జిల్లా గ్రంథాలయ సంస్థకు మున్సిపాలిటీలు, పంచాయతీల ద్వారా చెల్లించాల్సిన గ్రంథాలయ సెస్‌ను ప్రతి నెలా ఎప్పటికప్పుడు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మున్సిపల్ కమిషనర్లు మరియు జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రంథాలయ సెస్ చెల్లింపులు, వేసవి విజ్ఞాన శిబిరాల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, డిప్యూటీ ఎంపీడీవోలు, శాఖ గ్రంథాలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపాలిటీ వారీగా జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్ బకాయిల వివరాలను తెలుసుకున్నారు. గ్రంథాలయ భవనాల మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన, పుస్తకాల కొనుగోలు, ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు వంటి అవసరాలు ఈ సెస్ ద్వారానే నిర్వహించబడుతున్నందున సకాలంలో చెల్లింపులు జరగడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని పంచాయతీల నుండి గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్ వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వై.దోసిరెడ్డిని ఆదేశించారు. జిల్లాలోని 31 గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలపై సమీక్షిస్తూ, ప్రతి గ్రామం మరియు మండలంలో ఉన్న పిల్లలకు ఈ శిబిరాల గురించి అవగాహన కల్పించేలా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విజ్ఞాన శిబిరాల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని, మండల స్థాయి అధికారులు ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.

# ఎండ తీవ్రత నేపథ్యంలో ఉచిత చల్లని మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేసిన ఆర్కే వారియర్స్





(ప్రజా సీమ)గుడివాడ, మే 9: పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్ ఆధ్వర్యంలో ఉచిత చల్లని మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ "మానవ సేవయే మాధవ సేవ" అనే నినాదంతో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గుడివాడ పట్టణంలో అనేక సేవా సంస్థలు, మున్సిపల్ అధికారులు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొంటూ, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. యువత సమాజ సేవ పట్ల ఆసక్తి చూపాలని, "దేశం మనకు ఏమిచ్చింది" అన్న దానికంటే "మనము దేశానికి ఎలా ఉపయోగపడగలం" అనే ఆలోచనతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.






# డ్రెస్సింగ్ స్టైల్‌తోనే సెగలు రేపుతున్న శోభిత!



ఫ్యాషన్ అంటే కేవలం ఖరీదైన బ్రాండ్లు కాదు, మనం ధరించే దుస్తులను ఎంత హుందాగా క్యారీ చేస్తామనేదే అసలైన ఫ్యాషన్ అని నిరూపిస్తోంది శోభితా ధూళిపాళ. నెట్, ఆర్గాంజా, షీర్ చీరలను ధరించడంలో ఆమెకంటూ ఒక ప్రత్యేక శైలి ఉంది. మనీష్ మల్హోత్రా నుండి సబ్యసాచి వరకు టాప్ డిజైనర్లు రూపొందించిన పారదర్శక దుస్తుల్లో ఆమె కనిపిస్తుంటే, ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఆ విశేషాలు చూద్దాం.. మనీష్ మల్హోత్రా సిల్వర్ సీక్విన్ మ్యాజిక్: శోభితా ఫ్యాషన్ సెన్స్ గురించి చెప్పాలంటే ఆమెకి ఎవరు సాటి రారనే చెప్పాలి. ఆమె ఫోటో షూట్స్ చుస్తే ఎవరికైనా వావ్ అనాలనిపిస్తుంది. ఇక ఆమె కట్టిన సిల్వర్ సీక్విన్ నెట్ చీర గురించి కచ్చితంగా చెప్పాలి. ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించిన ఈ సిల్వర్ వర్క్ చీరలో ఆమె ఒక దేవకన్యలా మెరిసిపోయింది. దీనికి జతగా స్వీట్ హార్ట్ నెక్ లైన్ బ్లౌజ్, వేవీ హెయిర్ స్టైల్‌తో ఆమె ఇచ్చిన పోజులు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. నెట్ చీరను ఇంత క్లాసీగా కట్టడం శోభితకే సాధ్యమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఒక అవార్డు వేడుకలో శోభితా సబ్యసాచి డిజైన్ చేసిన షీర్ ఎంబ్రాయిడరీ చీరలో కనిపించింది. పారదర్శకమైన ఫ్యాబ్రిక్ మీద అద్భుతమైన ఫ్లోరల్ మోటిఫ్స్, జిగేల్ మనే సీక్విన్ డీటెయిలింగ్‌తో ఉన్న ఈ చీర ఆమెకు ఒక రాయల్ లుక్‌ను ఇచ్చింది. ఆ పిక్ సోషల్ మీడియా లో పోస్ట్ చేయగానే ఫాన్స్ నుండి దిగి వచ్చిన దేవ కన్య లాగ ఉందని కామెంట్స్ తో నింపేశారు. ఇక ఏ రెడ్ కార్పెట్ ఈవెంట్ అయినా, తన సొంత స్టైల్‌తో ఆ వేదికకే ప్రత్యేక ఆకర్షణగా నిలవడం శోభితా ప్రత్యేకత. ఇక కేవలం గ్లామర్ మాత్రమే కాదు, మన భారతీయ సంప్రదాయాన్ని ఆధునిక హంగులతో చూపించడంలో శోభితా ఎప్పుడూ ముందుంటుంది. తోరాణి బ్రాండ్ నుండి వచ్చిన ఆర్గాంజా శారీ సెట్లలో ఆమె లుక్ అద్భుతం. ఇక స్వచ్ఛమైన తెల్లటి ఆర్గాంజా మీద ఆరి ఎంబ్రాయిడరీ చేసిన ఈ చీర, ఆమెకు ఒక వింటేజ్ అందాన్ని ఇచ్చింది. చందేరీ బ్లౌజ్‌తో ఆమె కట్టిన ఈ శైలిని చూసి ఫ్యాషన్ ప్రియులు 'పిక్చర్ పర్ఫెక్ట్' అని ప్రశంసిస్తున్నారు. గోల్డ్ సీక్విన్ హంగామా: మరో ఫోటోషూట్‌లో శోభితా సీమా గుజ్రాల్ డిజైన్ చేసిన గోల్డ్ సీక్విన్ చీరలో ధగధగ మెరిసిపోయింది. దీనికి అమ్రపాలి జ్యువెలరీని జతచేసి పక్కా దేశీ ఫ్యాషన్ ఐకాన్‌లా కనిపించింది. ఇక నితికా గుజ్రాల్ డిజైన్ చేసిన బ్లష్ పింక్ నెట్ చీరలో ఆమె లుక్ చాలా సాఫ్ట్‌గా, ఎలిగెంట్‌గా ఉంది. ఇలా రకరకాల షీర్ ఫ్యాబ్రిక్స్‌ను క్యారీ చేయడంలో శోభితాకు సాటి మరెవరూ లేరని చెప్పాలి. శోభితా ధూళిపాళ అంటేనే ఒక బ్రాండ్ ఆఫ్ క్లాస్ అండ్ గ్రేస్. ఫ్యాషన్ అనేది మనం వేసుకునే బట్టల్లోనే ఉంటుందని, వాటిని ఆత్మవిశ్వాసంతో ధరించినప్పుడే అసలైన అందం వస్తుందని ఆమె నిరూపిస్తోంది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసే ప్రతి ఫోటో ఒక స్టైల్ స్టేట్‌మెంట్‌గా మారుతోంది. ఆమె ఫొటోస్ క్షణాల్లో వైరల్ అవుతూ, ఆమె క్రేజ్ ను మరోసారి నిరూపించాయి..

# జీక్యూ కవర్‌పేజీపై కృతి స్టన్నింగ్ లుక్



వెండితెరపై తన అద్భుత నటనతో కోట్లాదిమంది అభిమానుల మనసు గెలుచుకున్న నటి కృతి సనన్ ఇప్పుడు వ్యాపార రంగంలోనూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక –ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026– వేడుకలో –బ్యూటీ అంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్– పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా.. ఒక పారిశ్రామికవేత్తగా కృతి సాధిస్తున్న విజయాలు సినిమా రంగానికి ఆవల తనకు ఉన్న బలమైన పనితనాన్ని నిరూపిస్తున్నాయి. స్కిన్ కేర్ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కృతి ప్రారంభించిన వ్యాపార ప్రయాణం ఇప్పుడు ఒక మైలురాయిని చేరుకుంది. కృతి సనన్ స్థాపించిన స్కిన్ కేర్ బ్రాండ్ –హైఫన్– అనతి కాలంలోనే సౌందర్య సాధనాల పరిశ్రమలో బలమైన ముద్ర వేసింది. సాధారణంగా సెలబ్రిటీలు బ్రాండ్ అంబాసిడర్లుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు.. కానీ కృతి మాత్రం అందుకు భిన్నంగా ఉత్పత్తుల అభివృద్ధి.. బ్రాండ్ విజన్ .. క్వాలిటీ కంట్రోల్ వంటి విషయాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. శరీరతత్వాన్ని బట్టి హై–పెర్ఫార్మింగ్ సన్‌స్క్రీన్‌లు, బారియర్ రిపేర్ క్రీమ్‌లు – గ్లో బూస్టింగ్ సీరమ్స్ వంటి వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్నారు. తన వ్యాపారాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో కృతి అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమనే చెప్పాలి. ఈ రంగంలో ఇప్పటికే పోటీపడుతున్న దీపిక పదుకొనే, కత్రిన లాంటి సీనియర్లకు భిన్నంగా కృతి తన బ్రాండ్ ని సక్సెస్ చేయడంలో సఫలమైంది. సామాన్యుల చర్మ సమస్యలను అర్థం చేసుకుంటూ.. అందరికీ అందుబాటులో ఉండే ధరలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో విజయవంతమైంది. ఈ పారదర్శకతే తనను ఒక సక్సెస్ ఫుల్ అంట్రప్రెన్యూర్‌గా నిలబెట్టింది. వ్యాపారవేత్తగా బిజీగా ఉన్నా.. కృతి తన గ్లామర్ ప్రపంచాన్ని ఏమాత్రం విస్మరించడం లేదు. తాజాగా ప్రఖ్యాత –జీక్యూ– (+ు) మ్యాగజైన్ కవర్ పేజీపై అదిరిపోయే డిజైనర్ లుక్ తో మెరిసిపోయింది. కృతి రెడ్ టాప్– షార్ట్స్ ధరించి ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సమ్మర్ కి అనుగుణంగా ఉండే విభిన్నమైన డిజైనర్ దుస్తులను ధరించి ఫోజులిచ్చింది. ఈ బ్యూటీ ఆకర్షణీయమైన రూపంతో పాటు .. తను షేర్ చేస్తున్న వ్యక్తిగత విషయాలు కూడా నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. తాను మనసున్న –రొమాంటిక్– వ్యక్తినని, ప్రేమ – సంబంధాల విషయంలో నమ్మకానికి, నిబద్ధతకు, నిజాయితీకి తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని ఈ సందర్భంగా కృతి వెల్లడించారు. సినిమా రంగంలో అగ్ర హీరోయిన్‌గా రాణిస్తూనే.. వ్యాపార రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్న కృతి సనన్ ప్రయాణం బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. ఒకవైపు కళాత్మక రంగం.. మరోవైపు సాంకేతికతతో కూడిన స్కిన్ కేర్ బిజినెస్.. రెండింటినీ సమతుల్యం చేస్తూ ఈ బ్యూటీ సాగిస్తున్న ప్రస్థానం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది. పట్టుదల.. స్పష్టమైన విజన్ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని కృతి సనన్ నిరూపిస్తున్నారు.

# బికినీలో పూజా హెగ్డే స్టన్నింగ్ లుక్ -- ఫ్యాన్స్ ఫిదా!



టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే సోషల్ మీడియాలో సెగలు రేపుతోంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ, తాజాగా షేర్ చేసిన బోల్డ్ అండ్ స్టైలిష్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కలర్‌ఫుల్ బికినీ టాప్, డెనిమ్ షార్ట్స్‌లో పూజా తన అందచందాలతో నెటిజన్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. "ఒక మంచి స్టూడెంట్‌లా నేను ఈ అసైన్‌మెంట్‌ను చాలా సీరియస్‌గా తీసుకున్నాను" అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఆ విశేషాలు చూద్దాం.. బికినీలో సెగలు రేపుతున్న బుట్టబొమ్మ: పూజా హెగ్డే అంటేనే గ్లామర్‌కు కేరాఫ్ అడ్రస్. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే కుర్రకారుకు చెమటలు పట్టడం ఖాయం. 'అగువా బెండిటా మాలోరీ హార్వెస్ట్' బ్రాండ్‌కు చెందిన మల్టీ కలర్ ఫ్లోరల్ ప్రింట్ బికినీ టాప్‌లో ఆమె మెరిసిపోతోంది. ఇక దానికి జతగా లో–రైజ్ డెనిమ్ షార్ట్స్, నడుముకి సన్నని చైన్ ధరించి పక్కా బీచ్ లుక్‌లో స్టన్నింగ్‌గా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలు: కేవలం ఫోటోలే కాకుండా, పూజా ఇచ్చిన కాన్ఫిడెంట్ పోజులు ఆమె ఫ్యాన్స్ మనసు గెలుచుకుంటున్నాయి. ఫోటోలకు ఆమె జోడించిన క్యాప్షన్ కూడా ఫన్నీగా ఉండటంతో లైకులు, కామెంట్లతో సోషల్ మీడియా హోరెత్తిపోతోంది. ఇక ఈ రేంజ్ గ్లామర్ షో చూసిన అభిమానులు "పూజా ఈజ్ బ్యాక్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. తన ఫిట్‌నెస్‌తో పూజా టెంపరేచర్‌ను ఒక్కసారిగా పెంచేసింది. బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ హిస్టరీ: తెలుగులో పూజా హెగ్డేకు తిరుగులేని క్రేజ్ ఉంది. 'అల వైకుంఠపురములో', మహర్షి, అరవింద సమేత, దువ్వాడ జగన్నాథం వంటి బ్లాక్ బస్టర్ హిట్లతో ఆమె స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. గ్లామర్‌తో పాటు తన నటనతోనూ ప్రేక్షకులను మెప్పించి టాలీవుడ్ టాప్ లీగ్‌లో నిలబడింది. కేవలం ఇక తెలుగులోనే కాదు, తమిళంలో విజయ్ సరసన 'బీస్ట్' సినిమాతో, గత ఏడాది కూలి సినిమాలో ఓ సాంగ్ తో నూ సూపర్ సక్సెస్ అందుకుంది. చేతినిండా క్రేజీ ప్రాజెక్టులు: ప్రస్తుతం పూజా తన కెరీర్‌లో వరుస సినిమాలతో దూసుకుపోతోంది. కోలీవుడ్ స్టార్ విజయ్‌తో ఆమె నటించిన 'జన నాయగన్' చిత్రం త్వరలోనే విడుదల కాబోతోంది. ఇక బాలీవుడ్‌లో వరుణ్ ధావన్ సరసన 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా జూన్ 4న థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉంది. వరుసగా పెద్ద ప్రాజెక్టులు చేతిలో ఉండటంతో పూజా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. మొత్తానికి పూజా హెగ్డే తన గ్లామర్ అండ్ స్టైల్‌తో మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, సోషల్ మీడియా ద్వారా తన అభిమానులను ఎలా అలరించాలో ఈ బుట్టబొమ్మకు బాగా తెలుసు. జూన్ నెలలో ఆమె నటించిన సినిమాలు రాబోతుండటంతో బాక్సాఫీస్ వద్ద పూజా ఎలాంటి హవా చూపిస్తుందో వేచి చూడాలి!

# సమంత ట్రెండీ ఫోటోషూట్ - సోషల్ మీడియాలో సెగలు!

టాలీవుడ్ క్వీన్ సమంత రూత్ ప్రభు మరోసారి తన గ్లామర్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నారు. 'ది నాడ్' మ్యాగజైన్ మే 2026 కవర్ షూట్ కోసం ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మెటాలిక్ గౌన్ నుండి ముత్యాల డ్రెస్ వరకు సమంత ధరించిన ప్రతి అవుట్‌ఫిట్ ఒక అద్భుతంలా ఉంది. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, సినిమాల్లో మహిళల ప్రాధాన్యత గురించి ఆమె చెప్పిన మాటలు అభిమానుల మనసు గెలుచుకుంటున్నాయి. మంచులో మెరిసిన దేవత: సమంత ఈ ఫోటోషూట్‌లో చాలా డిఫరెంట్ లుక్స్‌లో కనిపించారు. ముఖ్యంగా డీప్ నెక్ లైన్‌తో ఉన్న మెటాలిక్ మెష్ గౌన్‌లో ఆమెను చూస్తుంటే ఒక దేవతలా అనిపిస్తోంది. ఆమె చుట్టూ ఉన్న మంచు దిమ్మెలు, ఆ డ్రెస్ కి వున్న అద్దాల టాసెల్స్ ఒక డ్రామాటిక్ ఎఫెక్ట్‌ను ఇచ్చాయి. సమంత ఫేస్ ఎప్పుడూ పర్ఫెక్ట్ అని, ఈ షూట్‌లో ఆమె లుక్ చూస్తే అది మరోసారి రుజువైందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma